# వాస్తవం

మార్నింగ్ ఎడిషన్

డెయిలీ.ఇన్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

శుక్రవారం

26.09.2025







# పుట్టలో కలవరం?



- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై అనుచిత విమర్శలు
- అసహనంతో మీడియాపై రుసరుసలు..నీతి పాఠాలు
- అడ్డగోలు విమర్శలతో పతనానికి మాజీ ఎమ్మెల్యే?



పెద్దపల్లి జిల్లా మంథనిలో రాజకీయం వేడెక్కింది. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన రావు-నాగ మణిల దంపతుల దారుణ హత్యకేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఎంట్రీతో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విమర్శల దాడిని పెంచారు.మంత్రి శ్రీధర్ బాబు తండ్రి స్వర్గీయ శ్రీపాదరావు ప్రతిష్ఠను కూడా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ దెబ్బతీసేవిధంగా తన విమర్శల దాడిని పెంచడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది.

- ➤ న్యాయవాద దంపతుల హత్యలో సూత్రధారులు తేలొద్దా?
- ➤ సీబీఐ విచారణతో ఉలిక్కిపాటెందుకు?
- ➤ తన నోటి పదునే తన శత్రువు


➤ వివరాలు.. 02లో..


పట్టపగలే హైకోర్టు న్యాయవాద దంపతులను అత్యంత పాశవికంగా అంతమొందిస్తే విచారణ చేపట్టొద్దని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కోరుకుం టున్నారా? లేక ఈ కేసులో సాక్ష్యాలు తను దోషిగా చూపెట్టనున్నాయా అనే భయాందోళన ఉందా? అనే సందేహం కల్గేలా ఆయన మాటల తీరు ఉండటం గమనార్హం. రాజకీయంగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు పుట్ట మధు గట్టి ప్రత్యర్థినే.ఇందులో ఎలాంటి సందే హం లేదు.అయితే వ్యక్తిగతంగా హద్దులు దాటి విమర్శలు చేసినా, హత్యారాజకీయాల్లో ఆరోపణలు వచ్చినా ఏ ప్రజలు ఆమోదించరు.ఇది తెలియకుండా దూకుడు రాజకీయాలు..పదునైన బూతులు వాడితే మాకు ప్రజలు పట్టం కడతారు అనుకుంటే అన్నివేళల్లో సాధ్యపడదు.

## కొత్త మద్యం షాపులకు నోటిఫికేషన్



**నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయింపు**

**కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితి**

**వాస్తవం : హైదరాబాద్:** తెలంగాణలో కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైంది.శుక్రవారం నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. అలాగే టెండర్ ఫీజును రూ.3 లక్షలుగా నిర్ణయించారు. గతంలో టెండర్ ఫీజు రూ.2లక్షలు ఉండగా.. ఇప్పుడు ఒక లక్ష అదనంగా పెంచుతూ మూడు లక్షలుగా తేల్చారు. అలాగే ఫీజు మొత్తాన్ని ఒకేసారి కాకుండా ఆరు విడతలుగా చెల్లించే వెసులుబాటు కల్పించారు.ఇక ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది. అలాగే ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు మద్యం దుకాణాలు పొందడానికి అనర్హులుగా పరిగణించబడతారు. రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల్లో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి.

## విండీస్‌తో టెస్టు సిరీస్

### భారత జట్టు ప్రకటన



**ముంబై :** వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు టీమిండియా జట్టును గురువారం బీసీసీఐ ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ 15 మంది సభ్యులతో కూడిన బృందాన్ని ప్రకటించారు. కెప్టెన్సీ బాధ్యతలు శుభమన్ గిల్‌కు దక్కాయి. ఇక రవీంద్ర జడేజాకు ఈసారి వైస్ కెప్టెన్సీ ఇచ్చారు. జట్టులో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్ జగదీశన్ ఉన్నారు.

## తెలంగాణలో మళ్లీ అతిభారీ వర్షాలు

### ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ–వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు–మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ–మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.






## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

### ఉద్యోగులకు దసరా కానుక



**హైదరాబాద్ :** దసరా నవరాత్రుల వేళ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించింది. అందులో భాగంగా రాష్ట్రంలో భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో 708 మంది ఎఫ్‌టీఎస్‌లను టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అలాగే ఆ యా ఉద్యోగుల జీతాలు పెంచుతూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అసోసి యేషన్ గౌరవ అధ్య క్షుడు కొనగాల మహేష్ స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.